## బీసీలకు న్యాయం చేసేది చేస్తున్నది బిజేపియే

ఒక బీసీ నాయకుడిని

ముఖ్యమంత్రి చేస్తా

అని చెప్పిన పార్టీ బిజేపి

ఎన్నికల్లో నాకు మద్దతుగా ఉంటే

వచ్చే అయిదు సంవత్సరాలు మీకు

నేను ఎల్లప్పుడూ అండగా ఉంటా

వరంగల్ బిజేపి ఎంపి అభ్యర్థి

ఆరూరి రమేష్



8 లో


సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం । 29 । ఏప్రిల్ । 2024 । పేజీలు : 8




# కేంద్రంలో వచ్చేది హంగే



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : కేసీఆర్ జైళ్ల కు భయ పడితే తెలంగాణ వచ్చేదా అని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ఆదివారం హనుమకొండలో రోడ్‌షోలో మాజీ ముఖ్యమంత్రి , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ ను చర్లపల్లి జైలు లో వేస్తా మంటున్నారు జైలు తోకపట్ట నేను భయపడుతానా కేసీఆర్ జైళ్ల కు భయపడితే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమం ఇంకా అయిపోలేదని తెలంగాణ పున నిర్మాణం మిగిలి ఉందని చెప్పారు.ముఖ్యమంత్రికి తెలంగాణ చరిత్ర, భూగోళం తెలియదన్నారు మిగతా 2లో..

కేసీఆర్ జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా

తెలంగాణ చరిత్ర, భూగోళం తెలియని ముఖ్యమంత్రి

కాళేశ్వరం నిర్మాణం చేస్తేనే వరంగల్‌కు నీళ్లు వచ్చాయి

గోదావరి ఎత్తుకు పోతామన్న బిజేపికి కాని...

వాగ్దానాలను భంగం చేసిన కాంగ్రెస్‌కు ఓటు వేయవద్దు

మూడు నెలలో స్టేషన్ ఘన్‌పూర్‌కు బై ఎలక్షన్ రాక తప్పదు

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

# ఎన్నికలవేళ.... చేరికల భయం..!

ఏ పార్టీ అధికారంలో ఉంటే..

ఆ పార్టీలోకి జంపింగులేనా

అధికార కాంగ్రెస్ వైపు..

మొగ్గు చూస్తున్న... గ్రామస్థాయి.. నేతలు

ప్రతిపక్ష పార్టీల నేతలకు..

అధికారం లేకుంటే.. నిద్ర పట్టదా..?



మహబూబాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 28,మేజర్ న్యూస్ (సూర్య): ఒకప్పుడు నమ్ముకున్న పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా నాయకుని స్థాయి నుండి కార్యకర్త స్థాయి వరకు. ఆ పార్టీ సిద్ధాంతాల ప్రకారం పార్టీలోనే ఎన్ని కష్టాలు వచ్చినా ఉంటూ పార్టీల బలోపేతం కోసం ఎంతో కృషి చేసేవారు మిగతా 2లో..

మంచినీటి సరఫరాలో

# అంతరాయం

మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ సురేందర్



2 లో

# ఎన్నికలవేళ.... చేరికల భయం..!

మొదటి పేజీ తరువాయి..

అయితే మారిన కాలానికి అనుగుణంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో వివిధ పార్టీలకు చెందిన ప్రతి నాయకుడు కార్యకర్తలు కూడా రాజకీయ లబ్ధి కోసం ఆర్థిక లావాదేవీల కోసము.. కానీ ఒక పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి ప్రతి నాయకునికి ఉన్న సిద్ధాంతాలను. వదిలి అధికారమే లక్ష్యంగా ఆశతో అధికారం ఉన్న పార్టీలకు నాయకులు వెళ్తున్నారు. అయితే.. అనేక సంవత్సరాలు నుండి పార్టీని నమ్ముకుని. ఆర్థికంగా నష్టపోయి. అనేక ఇబ్బందులు ఉన్న నాయకుడు స్థాయి నుండి కార్యకర్త వరకు నిబద్ధతతో ఉంటున్న ప్రతి ఒక్కరికి కొన్ని పార్టీలలో తీరని అన్యాయం జరుగుతుందని. ఇప్పటికే గ్రామస్థాయిలో చర్చ జరుగుతుంది కారణం పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను కాదని. కొత్తగా రాజకీయ లబ్ధి కోసం తన ఆస్తులను కాపాడుకునేందుకు వస్తున్న నాయకులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చర్చ జరుగుతుంది. మొన్నటిదాకా. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత కొంతమంది ప్రతిపక్షాలపార్టీలకు చెందిన బడా నాయకులు కాంగ్రెస్ లోకి చేరెందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పుడు ఆ పార్టీకి ప్రతి కార్యకర్త ఎంతో ముఖ్యం. పార్లమెంటు ఎన్నికలతో పాటు గ్రామస్థాయిలో అతి త్వరలోనే సర్పంచ్,ఎంపీటీసీ. జడ్పీటిసి,సింగిల్ విండో,ఎన్నికలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో గ్రామస్థాయి నుండి మొదలుకొని. మండల స్థాయి వరకు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలంటే గ్రామస్థాయిలో పార్టీ ప్రతిష్టంగా ఉండాలని లక్ష్యంతో చేరికల విధానాన్ని ప్రోత్సహించక తప్పదని నాయకులు బహటంగానే అంటున్నారు. మరోపక్క మేము పార్టీలో మొదటి నుండి కష్టపడడం కాదా....ఇప్పుడు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిన్నటిదాకా వేరే పార్టీలో ఉన్న నాయకులు పార్టీలో చేరితే. మా పరిస్థితి ఏందని కొంతమంది నాయకులు కార్యకర్తలు,ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి సమయంలోప్రతి కార్యకర్తకు,భరోసా కల్పిస్తూ. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా. నాయకులు పని చేస్తేఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రజలు చర్చించుకుంటున్నారు. పాత నాయకత్వాన్ని వదిలేసి కొత్తగా వచ్చినఇతర పార్టీల నాయకులకు. అధిక ప్రాధాన్యత ఇస్తే మాకు తీరని అన్యాయం జరుగుతుందని పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటప్పుడు కార్యకర్తలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్యాయంతో పనిచేస్తూ ముందుకు పోతే ఎలాంటి సమస్యలు రాకపోవచ్చని, కొంతమంది అనుకుంటున్నారు. మరి కాంగ్రెస్ పార్టీ లో ఉన్న నాయకులు ఏ విధంగా వ్యవహరిస్తారు. వేచి చూడాల్సిందే...

## మంచినీటి సరఫరాలో అంతరాయం

### మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ సురేందర్

మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్28,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పరిధిలో సోమవారం మంచినీటి సరఫరా నిలిచిపోతుందని మహబూబాబాద్ జిల్లా మిషన్ భగీరథ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సురేందర్ తెలిపారు. మరిపెడ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు నీటిని అందించే పాలేరు రిజర్వాయర్ వద్ద ప్రధాన పైప్ లైన్లకు సంబంధించి మరమ్మతు పనులు నెలకొన్న నేపథ్యంలో నీటి సరఫరా నిలిచిపోనుందని చెప్పారు. మహబూబాబాద్ జిల్లాలోని అన్ని గ్రామాలతో పాటు వరంగల్ జిల్లా పరిధిలోని రాయపర్తి, నర్సంపేట డివిజన్ లో అన్ని గ్రామాలు, ఆవాసాలకు సోమవారం మంచినీటి సరఫరా నిలిచిపోనుందన్నారు. అన్ని పంచాయతీల కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని స్థానికంగా నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని కోరారు.



# కేంద్రంలో వచ్చేది హంగే



మొదటి పేజీ తరువాయి..

ముఖ్యమంత్రి చాల చిత్ర విచిత్రమైన మాటలు మాట్లాడుతున్నాడని చెప్పారు.. వరంగల్ కు కాళేశ్వరం నీళ్లు రాలేదని అంటున్నాడని నర్సంపేట, భూపాలపల్లి, పరకాల, , పాలకుర్తి, మహ బూబాబాద్ కు నీళ్లు ఎక్కడ నుండి వచ్చాయ న్నారు. కాంగ్రెస్ పాలనలో శ్రీరామ్ సాగర్ దశాబ్దం గడిచిన చుక్క నీరు రాలేదన్నారు. కాళేశ్వరం నిర్మాణం చేస్తే వరంగల్‌కు నీళ్లు వచ్చాయని చెప్పారు. బ్రహ్మాండమైన పంటలు పండుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి కృష్ణ నది నేనే కట్టినాను అంటున్నాడు ఎవడైన నది కట్టుతాడా సోషల్ మీడియాలోబహిరంగంగా ట్రోలింగ్ చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన నాలుగు నెలల్లో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేదని చెప్పారు. ప్రజలకుఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయ డంలో విఫలమైందని అన్నారు. కరెంట్ ఎక్కడి కి పోయింది, సాగు నీరు ఎక్కడ పోయినాయి....పంటలు ఎండి పోతున్నాయి.. మంచి నీళ్ల కరువు వస్తున్నాయని చెప్పారు. ఒక హామి అమలు చేయలేదని చెప్పారు. తులం బంగారం ఇస్తామన్నారు ఇచ్చారా...రైతు బంధు వచ్చిందా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం రెండు దఫాలుగా లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తామని చెప్పి 30 వేల కోట్లు మాఫీ చేసినామని చెప్పారు. బిజేపి ఏజెండా లో కష్టసుఖాలు ఉండవన్నారు. గోదావరి నది ఎత్తుకపో తామన్న బిజేపికి కాని, వాగ్దానాలు భంగం చేసిన కాంగ్రెస్ కు గాని ఓటు వేయవద్దన్నారు. కడియం శ్రీహరి చేసిన మోసానికి శాశ్వ తంగా రాజకీయ జీవి తం సమాధి చేసుకున్నారని చెప్పారు. మూడు నెలలో స్టేషన్ ఘన్ పూర్ కు బై ఎలక్షన్ రాక తప్పదని రాజయ్య ఎమ్మెల్యే కాక తప్పదన్నారు. రానున్న ప్రభుత్వం మనదేనని అన్నారు. కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# మతోన్మాద బీజేపీని ఓడించడమే లక్ష్యం



## సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ లో సిపిఎం పార్టీ కార్యాలయంలో సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతు కోసం సిపిఎం పార్టీ అధినాయకత్వాన్ని కలిసి చర్చలు నిర్వహించడం జరిగిందని అన్నారు. సిపిఎం కాంగ్రెస్ పరస్పరం చర్చించిన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో భువనగిరి మినహా మిగిలిన అన్ని పార్లమెంట్ స్థానాలలో కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందులో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు పదేళ్ల దేశాన్ని పరిపాలించిన బిజెపి రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ ప్రజల ఆశలు ఆకాంక్షను నెరవేర్చలేక పోయిందని కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేశారని విమర్శించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ బరితెగించి దేశ ఆస్తులను కార్పొరేట్లకు దార దత్తం చేశారని దేశాన్ని మత రాజ్యాంగ మార్చేందుకు వ్యవహరించారని అన్నారు. గుడిలో ఉన్న దేవుని రాజకీయం చేసి వ్యక్తిగతంగా బిజెపి లాభపడేలా దేశాన్ని మతరాజ్యంగా మార్చేందుకు ప్రధాని మతపక్షపాదిగా వ్యవహరించడం ప్రమాదకరంగా మారింది అన్నారు సిపిఎం పార్టీ అఖిల భారత స్థాయిలో దేశ సార్వభౌమత్వాన్ని రక్షించే దిశగా ఇండియా కూటమిగా ఏర్పడి అని అన్నారు అదే క్రమంలో సిపిఎం బలమున్నచోట పోటీ చేయాలని బలం లేని చోట కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సాధించడంలో బీజేపీ, బీఆర్ఎస్ లు పూర్తిగా వైఫల్యం చెందాయని బయ్యారం కేంద్రంగా ఉక్కు పరిశ్రమను,కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని స్థాపించడంలో బీజేపీ నిర్లక్ష్యంగా వదిలేశారని గిరిజన యూనివర్సిటీని ఏర్పాట్లు తుంగలో తొక్కారని మానుకోట కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటులో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు ఇండియా కూటమి దేశ సమగ్ర అభివృద్ధి కోసం సెక్యులరిజం పరిరక్షణ కోసం కట్టుబడి ముందుకు సాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ను గెలిపించడం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి యువజన హామీలు అమలు చేసుకోవడం పాటు విద్యా, సాగనీరు, తాగునీరు, పోడు భూములు సాధించుకోవాలని లక్ష్యంతో కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సాగునీటి వనరులను టిఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది అని అన్నారు బయ్యారం చెరువు తో పాటు పెద్ద చెరువులను రిజర్వాయర్లుగా మలచడంలో వైఫల్యం చెందారని. ఎస్సారెస్పీ జలాలను సకాలంలో రైతులకు అందించి చేయడంలో టిఆర్ఎస్ పూర్తిగా వైఫల్యం చెందిందని 2021 లో చేయవలసిన కుల గణాలు చేయకపోవడం వలన ఆయా సామాజిక వర్గాలకు అందవలసిన నిధులు బడ్జెట్లో అందడం లేదని అన్నారు.మతసామరస్యాన్ని సెక్యులరిజాన్ని కాపాడ వలసిన ప్రధాని నరేంద్ర మోడీ హిందూ ముస్లిం మధ్య ఘర్షణ పూర్వకంగా ప్రసంగాలు చేస్తున్నారని విమర్శించారు బిజెపి హయంలో మణిపూర్లో క్రిస్టియన్ల పై దాడులు జరిగాయని వాటిని ప్రధాని నరేంద్ర మోడీ ఖండించలేదని అన్నారు గుజరాత్ లో నరేంద్ర మోడీ సీఎం గా ఉన్నప్పుడే ముస్లింలపై దాడులు జరిగాయని దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుల విద్యావంతులు మేధావులు జర్నలిస్టుపై దాడులు జరిగాయని అక్రమంగా నిర్బంధించాలని బిజెపి రాజ్యాంగ శక్తిగా మారి దేశాన్ని హిందూతత్వం రాజ్యాంగ స్థాపించాలని కుట్ర పురితంగా వ్యవహరిస్తుందని అన్నారు. బిజెపిని కట్టడం చేయడంలో టిఆర్ఎస్ పూర్తిగా వైఫల్యం చెందిందని బిజెపి దూకుడుకి కళ్లెం వేయాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని దేశంలో జరిగిన రెండు దఫాలు ఎన్నికలలో బిజెపికి ఎదురుగాలలు వీస్తుందని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. మతోన్మాదాన్ని ప్రాంతీయవాదాన్ని రెచ్చగొట్టి ప్రజలను విభజించి పాలించాలని రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి ఓటమి లక్ష్యంగా సిపిఎం ప్రచారం చేస్తుందని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం మే 5వ తేదీన బాలాజీ గార్డెన్ లో భారీ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు జిల్లా వ్యాప్తంగా సిపిఎం శ్రేణులు నాయకులు హాజరవుతారని బలరాం నాయక్ కూడా హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయకుని గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, గునిగంటి రాజన్న, అల్వాల వీరయ్య పాల్గొన్నారు.



## కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి
## ఆరూరిని భారీ మెజార్టితో గెలిపించాలి

పరకాల, ఏప్రిల్ 28, సూర్య న్యూస్ : కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి వరంగల్ బిజెపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్‌ను భారీ మెజార్టి తో గెలిపించాలని శక్తి కేంద్రం ఇంచార్జ్ సంగా పురుషోత్తం, 36 బూత్ అధ్య క్షులు ముత్యాల దేవేందర్, కో ఆర్డినేటర్ ఆకుల రాంబా బులు అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని 36 బూత్‌లో ఆరూరి రమేష్ ను భారీ మెజార్టి తో గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహిస్తు డోర్ స్టిక్కర్లు అంటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మోడీ చేసిన అభివృద్ధి , సంక్షేమ పథకాలు ఉచిత రేషన్ , రైతు సంక్షేమ పథకాలు, ఇంటింటికి మరుగుదొడ్డి, ఉజ్వల గ్యాస్ పథకాలను వివరిస్తు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపిలో చేరిన మాజీ సర్పంచ్

### పార్టీ కండువా కప్పి పార్టిలో కి అహ్వానించిన ఆరూరి రమేష్, డాక్టర్ విజయచందర్ రెడ్డి



పరకాల, ఏప్రిల్ 28, సూర్య న్యూస్ : పరకాల మండలం కామారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ చిర్ర చక్రపాణి, బిజేవైఎం మాజీ మండల అధ్యక్షులు కాసగాని సాయి కుమార్ ఆదివారం బిజేపి పార్టిలో చేరారు. వారికి వరంగల్ ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి లు పార్టీ కండువా కప్పి పార్టిలోకి అహ్వానించారు. కార్యక్రమంలో బిజేపి నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, కాసగాని రాజ్ కుమార్, జన్ను లింగయ్య, ఎదునూరి లింగయ్య, తండ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీని మూడో సారి ప్రధాన మంత్రి చేయాలి

## బిజెపి ఎంపి ఆరూరి గెలుపుకై ఇంటింట ప్రచారం

పరకాల, ఏప్రిల్ 28, సూర్య న్యూస్: నరేంద్ర మోడీని మూడో సారి ప్రధాన మంత్రి చేయాలని పరకాల బిజేపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి , కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్యలు అన్నారు. ఆదివారం బిజేపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో 43 బూత్ లో బిజేపి ఎంపి ఆభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడప గడప కు బిజేపి కరపత్రాలు పంచుతూ నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తు భారతదేశం సౌభాగ్యంగా ఉండాలంటే నరేంద్ర మోడీకి





మద్దతు తెలుపుతు ప్రతి ఒక్కరు బిజేపి అభ్యర్థి ఆరూరి రమేష్ కు ఓటు వేసి భారీ మెజార్టితో గెలిపించాలని కోరారు. అనంతరం మార్త బిక్షపతి మాట్లాడుతూ దేశంలో రైతుల పక్షపతి నరేంద్ర మోడీ ఎరువుల పై సబ్సిడి ఇస్తూ , కరోనా లో ప్రజల ప్రాణాలను కాపాడి కరోనా నుండి ఇప్పటి వరకు పేద వారి కోసం ఉచిత బియ్యం ఇస్తు ప్రజల అభివృద్ధి కోసం కంకణా భక్తుడైన నరేంద్ర మోడిని మూడోసారిగా ప్రధాన మంత్రి చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్, బూత్ అ ధ్యక్షులు వెల్దండ హేమంత్, పెగడ నిఖిత్, పేసరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎస్.పి పార్టీకే తమ మద్దతు

### టి.ఎం.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తుప్పరి రంజిత్ కుమార్



గీసుగొండ ఏప్రిల్ 28 ,(మేజర్ న్యూస్ సూర్య ): రానున్న వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వరంగల్ బిఎస్పి పార్టీ ఎంపీ అభ్యర్థి పంజా కల్పనకు తమ మద్దతు ఉంటుందని తెలంగాణ మాల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు తుప్పరి రంజిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు వర్గాల కోసం పోరాడూతూ ,సామాన్యులకు అండగా ఉండేది బిఎస్పి పార్టీ అని అన్నారు. ఉపాధ్యాయురాలు వృత్తిలో ఉంటూ ప్రజా సేవ కోసం తన వృత్తి కి రాజీనామా చేసి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న పంజా కల్పనకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నో అవార్డులు పొంది, విద్యావంతురాలైన ఉపాధ్యాయురాలికి తమ మద్దతు ఉంటుందని, సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే బహుజన పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు బిజెపి ,బీఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేయడానికి ఎన్నో హామీలు ఇస్తున్నారని , వారి మాటలను ప్రజలు నమ్మొద్దని అన్నారు.

# కడియం కావ్యను భారీ మెజార్టితో గెలిపించాలి





## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, ఏప్రిల్ 28, సూర్య న్యూస్: కడియం కావ్య ను భారీ మెజార్టి తో గెలిపించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్ఎంపి. పిఎంపి , డాక్టర్ల అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అందరు కూడా ముక్త కంఠం తో రాబోయే రోజుల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్య ను గెలిపించాలని తెలిపారు. అనంతరం ఆర్ఎంపి , పిఎంపి డాక్టర్ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడివెండి రమేష్, జిల్లా కోశాధికారి సంపత్, పరకాల మండల అధ్యక్షులు దొమ్మాటి బాబురావులు కడియం కావ్య కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు . సమావేశంలో పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ, అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తో పాటు పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు, గీసుకొండ, సంగెం మండలాల నుండి సుమారు 220 మంది ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు పాల్గొన్నారు.



## కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి

**బిజేపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్‌ను**

**భారీ మెజార్టి తో గెలిపించండి**

**పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి**



పరకాల, ఏప్రిల్ 28, సూర్య న్యూస్: కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి వరంగల్ బిజేపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్‌ను భారీ మెజార్టి తో గెలిపించాలని పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి కోరారు. ఆదివారం బెజ్జం కి పూర్ణ చారి 37వ బూత్‌లో కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి ఆరూరి రమేష్ ను భారీ మెజార్టి తో గెలిపించాలని ఇంటింట ప్ర చారం నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాల ను వివరించారు. అనంతరం బెజ్జంకి పూర్ణచారి మాట్లాడారు. కార్యక్రమంలో బిజేపి జిల్లా ఓబిసి మోర్చా ఉపాధ్య క్షులు శ్రీనివాస్, 37వ బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు , కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు , క్యాతం శివ తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమావేశానికి దళితులు కదలి రండి

**ధూపాకి సంతోష్ కుమార్**

**కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం జిల్లా వైస్ చైర్మన్**



గీసుగొండ మేజర్ న్యూస్ సూర్య ,ఏప్రిల్ 28: గీసుగొండ మండలం కొనయమాకుల లోని పి.ఎస్.ఆర్ గార్డెన్ లో నేడు జరిగే దళిత ఆత్మీయ సమ్మేళన సభను విజయ వంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం జిల్లా వైస్ చైర్మన్ ధూపాకి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య , హాజరవుతారన్నారు. సమావేశానికి కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం మాల ,మాదిగ ఉపకులాలు అందరూ పాల్గొనాలని అన్నారు. పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు ,కార్యకర్తలు, గీసుకొండ ,సంగెం ,ఆత్మకూరు ,దామెర, పరకాల రూరల్, నడికుడ మండలాలతో పాటు 15 ,16 ,17 డివిజన్ దళిత ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన హనుమాన్ స్వాములు

చెన్నారావుపేట ఏప్రిల్ 28 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలో వడ్లకొండ రాజ్ కుమార్ స్వామి ఇంటి వద్ద హనుమాన్ భక్తులు గణపతి పూజ, లక్ష్మీ పూజ, కలశం పూజలను ఆదివారం నిర్వహించారు. హనుమాన్ కీర్తనల అనంతరం అల్పాహారం ఆరగించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి సంకటి చంద్రమౌళి, హనుమాన్ స్వాములు భూషబోయిన రాజేష్, వనపర్తి మల్లయ్య, కార్తీక్, శివ, భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు.





**స్వయం ఉపాధి కొరకు**

## అద్భుతమైన అవకాశం

**22 అంశాల్లో నైపుణ్య శిక్షణ**

**ఎస్బిఐ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా తరగతులు**

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లాలోని మహిళలకు, యువతకు జీవనోపాధి కల్పించి ఆర్థికంగా వారి ఎదుగుదలకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ తరగతులు దోదపడతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. ఎస్బిఐ ఆధ్వర్యంలో 22 అంశాలపై టీవీ రిపేరింగ్ మొదలుకొని బైక్ రిపేర్ వరకు వీడియోగ్రఫీతోపాటు టైలరింగ్, బ్యూటీ పార్లర్ వంటి 22 అంశాల్లో శిక్షణ పొందేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, జిల్లా వాసులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణకాలంలో భోజనం, వసతి పూర్తిగా సంస్థ ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 నుండి 45 సంవత్సరాలు, జిల్లా వాసులే ఉండాలని, పదవ తరగతి పాసైన, ఫెయిల్ అయిన చదవడం రాయడం వచ్చి ఉండాలని ఆధార్ కార్డు, రేషన్ కార్డు కలిగి ఉండాలని తెలిపారు. మే 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, కలెక్టర్ కార్యాలయంలోని ఇటు సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఏం అనిల్ కుమార్ కు దరఖాస్తులు అందజేయాలని మరింత సమాచారం కోసం 9194930383 నెంబర్ను సంప్రదించవచ్చని, వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు సంప్రదించాలని కోరారు.

# ప్రశాంతంగా ప్రవేశ పరీక్షలు



భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మహాత్మ జ్యోతిరావు పూలే కళాశాల ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలు 3,జూనియర్ కళాశాలలు 29 ఉన్నవి వీటిలో ప్రవేశం కొరకు ఆదివారం నిర్వహించిన పరీక్షలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా వైద్యాధికారి ఎన్ రాంకుమార్, కన్వీనర్ ఏ.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6 పరీక్ష కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. డిగ్రీ కళాశాలలో ప్రవేశము పొందుటకు 246 మంది దరఖాస్తు చేసుకోగా 210 మంది హాజరవగా, జూనియర్ కళాశాలలో ప్రవేశం పొందడానికి 1039 మంది దరఖాస్తు చేసుకోగా 948 మంది హాజరైనట్లు వారు తెలియజేశారు. ఈ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రవేశము పొందిన విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్యతో పాటుగా పౌష్టిక ఆహారము, దుస్తులు ,పాఠ్యపుస్తకాలు ,రాత పుస్తకాలు ,కాస్మోటిక్ చార్జీలు ఇవ్వబడతాయని వారు తెలియజేశారు. 6 పరీక్ష కేంద్రాలను మహాత్మ జ్యోతిరావు పూలే కన్వీనర్ వెంకటేశ్వర్లు ,ఎ సి జి ఈ మందల రవీందర్ రెడ్డి , పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్, రూట్ ఆఫీసర్ వెంకటరమణ సందర్శించి పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలీసు శాఖ సహకారంతో అన్ని పరీక్షా కేంద్రాల్లో బందోబస్తు నిర్వహించినట్లు వెల్లడించారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు .

# కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటాను



## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

గూడూరు ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య ): కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండాను మోసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు ఆదివారం మండలంలోని అప్ప రాజు పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు 100 మంది ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ గ్రామ పార్టీ యువ నాయకుడు భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎమ్మెల్యే మురళి నాయక్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు చేరిన ప్రతి కార్యకర్తకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు గ్రామంలో ప్రతి కార్యకర్త బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని గ్రామంలో కార్యకర్తకు ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ పార్టీ అధ్యక్షులు తన దృష్టికి తీసుకురావాలని కష్టకాలంలో పార్టీ కోసం పని చే సి పార్టీ జెండా మోసన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాన నీ వారికి ధైర్యం చెప్పారు రానున్న రోజుల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు వచ్చేలా ప్రణాళికల రూపొందిస్తామని ఆయన అన్నారు ఇంటింటికి తిరిగి ఓటర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే పథకాల గురించి వివరించి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని



చేయడమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా పనిచేయాలని ఆయన అన్నారు జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి జిల్లా నాయకులు రమేష్ చంద్రారెడ్డి మండల నాయకులు ప్రదీప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు యూత్ అధ్యక్షులు బొల్లికొండ మధు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి పూజారి శంకర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఆరూరి రమేష్ గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ విస్తృత ప్రచారం



ధర్మసాగర్ ఏప్రిల్ 28 (సూర్య న్యూస్) మండల కేంద్రంలోని ధర్మపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి నాయకులు మాదిగ పల్లిలోకి వెళ్లి వరంగల్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం ఆదివారం గడపగడపకు తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి పాల్గొని మాట్లాడుతూ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ బిజెపి ద్వారానే సాధ్యమైతుందని అందుకు నిదర్శనం మొన్నటికి మొన్న హైదరాబాదులో జరిగిన విశ్వరూప మహాసభలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి హోదాలో వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది అందుకుగాను ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు కష్టపడి అధిక మెజార్టీతో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్న ని అధిక మెజార్టీతో గెలిపించి వర్గీకరణను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొడ్డు శాంతి సాగర్, ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముట్టెడ బాలస్వామి, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ధర్మాపురం కొట్టే కళ్యాణ్ ,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చిలక రాజు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటకు అల్లం బాలకిషోర్ రెడ్డి కానుక




గీసుగొండ ,ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్ సూర్య ) మండలం లోని మరియపురం గ్రామంలో బిట్ల కమలాకర్-ధనలక్ష్మి గార్ల విందు కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు, ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి అందించిన కానుకలను కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి ఆధ్వర్యంలో నూతన జంటకు అందచేశారు .కార్యక్రమంలో తిరుమల్ రెడ్డి, దిలీప్ కుమార్, బిట్ల శివప్రసాద్, ధశరత్ కుమార్, నాగరాజు, జగన్ రాజ్, అఖిల్, నవీన్, ఉమేష్, మాదాసి రాంబాబు ,తోట కమలాకర్, తుప్పరి ఉదయ్ , తదితరులు పాల్గొన్నారు.

## బి. ఆర్ .ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



గీసుగొండ :ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్ సూర్య )హన్మకొండ లోని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసం లో గీసుగొండ గ్రామం నుండి బి.ఆర్ ఎస్ పార్టీకి చెందిన 50 మంది నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరారు. కార్యక్రమం లో పరకాల కాంగ్రేస్ పార్టీ అధికార ప్రతినిది చాడ కొమురారెడ్డి,గీసుగొండ గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్ కుమార్ , దౌడు భరత్ ఎంపీటీసీ కొమల , యూత్ అధ్యక్షుడు అబిలాష్ పాలుగోన్నారు.

## దేవాలయ గర్భగుడికి దర్వాజా ప్రతిష్టాపన



చెన్నారావుపేట ఏప్రిల్ 28 (సూర్య మేజర్ న్యూస్): దేవాలయ గర్భగుడికి దర్వాజాను ప్రతిష్టించారు. మండలంలోని కోనాపురం గ్రామంలో ఊరగుట్టపై స్వయంగా వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గర్భగుడి దర్వాజాను ఆలయ అర్చకులు శివకృష్ణ మంత్రోచ్చారణ ప్రతిష్టించారు. ఇదే గ్రామానికి చెందిన కీసరి అపర్ణలు గర్భగుడి దర్వాజాను బహూకరించారు. దీంతో గర్భగుడి దర్వాజను బహూకరించిన దంపతులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నరసింహారాములు, హనుమండ్ల మల్లేశం, నామాల రవి, కాసుల శ్రీను, దొంతి మధుకర్ రెడ్డి, రంగారావు, కళ్లెపు రాజశేఖర్ గౌడ్, మండల కుమారస్వామి, అనిల్, నాగరాజు, రాంబాబు, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రోడ్ షోకు బయలుదేరిన బి.ఆర్.ఎస్ నాయకులు



గీసుగొండ ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్ సూర్య): మండలం లోని బొడ్డు చింతలపల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు ,కార్యకర్తలు సొసైటీ డైరెక్టర్లు ,గ్రామ పార్టీ అధ్యక్షుడు పోగుల యుగంధర్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షోకు బయలుదేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేదాసి అనిల్ ,సీనియర్ నాయకులు మాణిక్యం, ఐలయ్య, సుందరయ్య ,సొసైటీ డైరెక్టర్లు ప్రకాశం ,రాజేష్ ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి

### ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్



తాడ్వాయి ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ సూర్య: లోక్సభ ఎన్నికల్లో బిజెపికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత లోకసభ ఎలక్షన్స్ లో మోడీ జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేస్తానని పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగులు కల్పిస్తానని నమ్మబలికి మోడీ 370 ఆర్టికల్ మాత్రమే రద్దుచేసి. అక్కడి జమ్మూ కాశ్మీర్లో ఉన్నటువంటి గిరిజన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఖనిజ సంపద కలిగినటువంటి భూములను అంబానీ అదానీలకు కారు చౌకగా కట్టబెట్టి గత ఎన్నికల్లో చేసిన వాగ్దానాలైనటువంటి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, డిమ్యూటైజేషన్ చేసి ఝూన్ ధన్ ఖాతాలో డబ్బులు జమ చేస్తానని చెప్పి పది సంవత్సరాలల్లో తన ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి చెప్పుకోకుండా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే ప్రజల ఇండ్లు భారతదేశలోని ఆడపడుచుల మెడలో పుస్తెలు లాక్కుంటారని తాను మాతిస్థిమితం లేని ఆరోపణలు చేస్తున్నాడు బిజెపి నాయకులు మాటిమాటికి 400 సీట్లు సాధిస్తామని చెప్తున్న మోడీ ప్రభుత్వం తాను 400 సీట్లను కైవసం చేసుకుంటే వారి ఇష్టానుసారం రాజ్యాంగాన్ని సవరణ చేస్తూ మన రాజ్యాంగంలో మైనారిటీ, ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లని రద్దు చేస్తారని కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరిస్తూ మున్ముందు తరాలకు ఎలక్షన్ అనేది లేకుండా తన నియంత పరిపాలన స్వస్తి పలికి మోడీ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాలని ఆయన ఓటర్లను కోరారు.

## నీటి సరఫరాలో అంతరాయానికి సహకరించాలి

పర్వతగిరి (ఏప్రిల్ 28 )సూర్య న్యూస్: మిషన్ భగీరథ ధర్మసాగర్ నీటి శుద్ధి కేంద్రంలో సాధారణ నిర్వహణ పనులు చేపట్టడం కోసం నేడు 29/04/2024 (సోమవారం) రోజున ఉదయం 6.00గం.నుండి సాయంత్రం 6.00గం.వరకు ఎల్ఎండి ధర్మసాగర్ సెగ్మెంట్లోని మరియు ధర్మసాగర్, హసన్పర్తి, వేలేరు, జాఫర్గడ్, ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగు తుందని పర్వతగిరి ఎంపీడీవో శంకర్ తెలిపారు.కావున అందరూ సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలి



పర్వతగిరి( ఏప్రిల్ 29) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని కల్లెడ ఎంపీటీసీ క్లస్టర్ లోని గ్రామాలు బురుగు మల్ల మంగిత్య తండా ముంజుల కుంట తండా దౌలత్ నగర్ ఎంపిటిసి క్లస్టర్ లోని గ్రామాలు చెరుకొమ్ము తండా ఇస్లావతండా ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బూత్ కన్వీనర్లు ఆయా ఎంపిటిసి పరిధిలోని ముఖ్య నాయకులు తో కలిసి ఆదివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కడియం కావ్యను అందరం ఏకమై భారీ మెజార్టీతోని గెలుచుకునే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని శ్రీనివాస్ నాయక్ అన్నారు మన నాయకుడు శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సారథ్యంలో మండలంలోని అన్ని గ్రామాలు అన్ని తండాలు బూతుల బూతుల వైజ్ గా సమావేశం ఏర్పాటు చేసుకొని ముందుకు పోవాల్సిందిగా శ్రీనివాస్ నాయక్ అన్నారు ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలిన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు ఈ సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు మాట్లాడుతూ కష్టపడే కార్యకర్తలు గుర్తుంచుకొని గుండెలు పెట్టుకుంటామని ఆయన అన్నారు ఎన్నికల్లో సత్తా చాటితే రాబోయే స్థానిక సంస్థల్లో అధిక సంఖ్యలో మన గెలవచ్చని అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అని ల్ రావు అన్నారు



ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మెంబర్ ఎండి సర్వర్ గ్రామపటి అధ్యక్షులు రమేష్ రమేష్ నాయక్ తిరుపతి నాయక్ కొత్తల వెంకన్న బాబు సింగ్ ధరమ్ సౌత్ బద్రు మహిళా ఉపాధ్యక్షురాలు సావిత్రి సీనియర్ నాయకులు కత్తుల ఐలయ్య దండపల్లి సైదులు ఈ కార్యక్రమంలో బురుగు మల్ల యువజన నాయకులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమ విజయంతో చేశారు

## అయోధ్యపురంలో కాంగ్రెస్ పార్టీ జోరుగా డోర్ టు డోర్ ప్రచారం



గూడూరు ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య ): ఆదివారం మండలంలోని అయోధ్య పురం గ్రామపంచాయతీ పరిధిలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకటి ఉప్పలయ్య గౌడ్ అధ్యక్షతన గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధా గడప గడపకు తిరుగుతూ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యం అంటూ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ఎండి యాకూబ్ పాషా, మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కంకటి మమత ముక్తేశ్వర్ గౌడ్,గంధసిరి సుదర్శన్, బత్తుల కోటయ్య,మూయబోయిన సారయ్య భీమ గాని వీరేశం ముత్యం రవి పడిగే మంగయ్య మండల



సమన్వయ కమిటీ సభ్యులు కన్నబోయిన వెంకన్న,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తండా యాకాంబరం, మండల నాయకులు చల్ల వెంకట్ రెడ్డి,పెసర్ శివ,పెద్దకాసుల కుమార్ స్వామి, పడిగ మంగయ్య, శ్రీధర్ రాజ్ కుమార్ హెచ్ శివ శీదర్పాల్గొన్నారు.

# గడప గడపకు బీజేపీ ప్రచారం



వేలేరు.. ఏప్రిల్ 28 సూర్య న్యూస్ : మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సీనియర్ నాయకులు ఇనుగాల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో 44 పోలింగ్ బూత్ లో భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలిపించాలని గడప గడప తిరిగి కరపత్రం లు పంచారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలు అమలు చేయలేదు అదే విధంగా రైతులు పండించిన వరి పంటకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర 2200 రూపాయలకు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల బోనసు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదు. అదే విధంగా మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 ఇస్తామని చెప్పి అమలు చేయలేదు మత ప్రాదికంగా ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తామని కేంద్ర హోం మంత్రి అమీషా అంటే కాంగ్రెస్ పార్టీ వాళ్లు భారతీయ జనతా పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ వాళ్లు దుర్మార్గమైన మాటలు మాట్లాడు తున్నారన్నారు.60 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించి కులాల మధ్య మతాల మధ్యల చిచ్చుపెట్టి పరిపాలించిన వ్యవస్థ వారిది ఇప్పటికైనా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కాంగ్రెస్ వాళ్లు ఓటేయమని అడిగితే గ్రామాల్లో ఉన్న ప్రజలు నిలదీయాలని కోరారు.ఆరూరి రమేష్ ఎంపీగా గెలిపిస్తే ఉమ్మడి వరంగల్ జిల్లా మరింత అభివృద్ధి జరుగుతుం దని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి మరియు ఓబీసీ మోర్చా మండల కోశాధికారి మండల రాజు, సాంబరాజు, బూతు అధ్యక్షుడు కత్తి ప్రశాంత్, మరియు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ రోడ్డు షోకు బయలు దేరిన బీఆర్ఎస్ నాయకుల

పరకాల , ఏప్రిల్ 28, సూర్య న్యూస్: మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో కు పరకాల పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులు బయలు దేరి వెళ్లారు. పరకాల పట్టణంలోని వివిధ వార్డులు, మండ లం లోని పలు గ్రామాల నుండి బీఆర్ఎస్ నేతలు కేసీఆర్ రోడ్డు షో కు బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో బండి రమేష్, గంటా కళావతిలు మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు పాల్గొన్నారు.



# ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించాలి

## పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగ్

టేకుమట్ల టేకుమట్ల 28 మేజర్ న్యూస్ సూర్య :ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించాలని వరంగల్పార్లమెంట్ ఎన్నికల వ్యయపరిశీలకులు ధీరజ్ సింగ్ తెలిపారు. ఆదివారం భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలోని టేకుమట్ల మండలంలోని గరిమెల్లపల్లి, రేగొండ మండల పరిధిలోని చెన్నాపూర్ లలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భం గా రిజిస్టర్లు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సరైన





ఆధారాలు లేకుండా ఉన్న నగదును స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వాహనాల పట్ల వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 24 గంటల నిరాటంకంగా చెక్ పోస్టు ల్లో పటిష్ఠ నిఘా ఉండాలని ఆయన పేర్కొన్నారు. పట్టుకున్న నగదు సీజర్ కమిటీ విచారణ చేపట్టి సక్రమంగా ఉన్నట్లయితే విడుదల చేయాలని తెలిపారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందున అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వాహన తనిఖీ విడియో గ్రఫీ చేయాలన్నారు.



## హనుమకొండ కెసిఆర్ బస్సు యాత్రకు తొర్రూర్ నుండి బయలుదేరిన నాయకులు

తొర్రూర్ ఏప్రిల్ (28) మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన టిఆర్ఎస్ నాయకులను ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరిగాయి టిఆర్ఎస్ కెసిఆర్ తో పాటు పాలకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొనే బస్సు యాత్రను జయప్రదం చేయుటకై వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపుకై జరిగే ప్రచార సభలో తొర్రూర్ తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్, చకిలేల.అలివేణి నాగరాజు,, భారత రాష్ట్ర సమితి యువ నాయకులు చకిలేల .మణిరాజ్ ఆధ్వర్యంలో 9వ వార్డు టిఆర్ఎస్ అధ్యక్షులు గుమ్మడవల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మారాజు శ్రీనివాస్ నిమ్మల శేఖర్ మారోజు . నరేష్, మరాఠీ దినేష్ గండి కార్తీక్ గజ్జల జీవన్ వీరితో పాటు టిఆర్ఎస్ పదవ వార్డ్ ఇంచార్జ్ కర్ణే. నాగరాజు, బయలుదేరి హనంకొండ వెళ్ళి నారు.

## రామప్ప పర్యాట కులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ చల్లా రాజు



వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ సూర్య: ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించే పర్యటకులు రామప్ప పరిసరాల్లో మద్యం సేవించి ఇతర పర్యాటకులకు, భక్తులకు ఇబ్బందులు కలిగించవద్దని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు పిలుపునిచ్చారు. ఆదివారం రామప్ప దేవాలయ పరిసర ప్రాంతాల్లో మద్యం సేవించకూడదని, రామప్ప సరస్సులో ఈతకు వెళ్లి మృత్యువాత పడకూడదని పేర్కొంటూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని భక్తి భావంతో వచ్చి ఆలయాన్ని సందర్శించాలే తప్ప వీకెండ్ పేరుతో పార్టీలు ఏర్పాటు చేసుకొని మద్యం సేవిస్తూ భక్తులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రామప్ప సరస్సులో ఈత కొట్టడం నిషేధించినట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు పోలీసులు రామప్పలో గస్తీ నిర్వహిస్తారని, భక్తులకు, పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన స్థానిక పోలీసులను సంప్రదించాలని ఎస్సై కోరారు.



## పాలకుర్తి ఎమ్మెల్యేని కలిసిన ఎన్నారై రామ సహాయం శ్రీనివాసరెడ్డి



తొర్రూర్ ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఎన్నారై రామ సహాయం. శ్రీనివాస్ రెడ్డి. ఒక ఎన్నారై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహి స్తున్నందుకు ఎన్నారైల అందరికీ చాలా గర్వంగా సంతోషంగా ఉందని రామ సహాయం ..శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే



పరకాల, ఏప్రిల్ 28, సూర్య న్యూస్ : పరకాల మండలం నాగారం గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లిని ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పరకాల మండలం నాగారం గ్రామంలో ఏడు రోజుల పాటు నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ, కంఠ మహేశ్వర, సూరమాంబ, మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కల్యాణ మహోత్సవ వేడుకలు నాగారం గ్రామంలో అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆరవ రోజు జల బిందెల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి , పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి లు హాజరై రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి ఆశీర్వాదాలతో పరకాల నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం గౌ డ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఏరుకొండ సంతోషం, , మార్క శ్రీనివాస్ లు నాగారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని, కట్కూరి దేవేందర్ రెడ్డి స్రవంతి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో నాగారం గ్రామ మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి రెడ్డి, చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# బీసీలకు న్యాయం చేసేది చేస్తున్నది బిజేపి యే



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: ఎప్పుడైనా ఎన్నడైనా బీసీలకు న్యాయం చేసేది చేస్తున్నది కేవలం భారతీయ జనతా పార్టీ అని వరంగల్ బిజేపే ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. ఆదివారం వరంగల్ దేశాయిపేట లోని కేఆర్ గార్డెన్స్ లో జరిగిన ఓబీసీ సామాజిక సమ్మేళనంలో బిజేపి పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరైన్నారు.ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ రామ మందిర నిర్మాణాన్ని ఒక మత పరంగా కొందరు చూస్తున్నారని కానీ అది దేశంలో రామ రాజ్యానికి మార్గం అని ప్రజలు గమనించాలన్నారు. ఎక్కడైనా వంద ఓట్లు ఉన్నాయంటే దాంట్లో నలభై ఓట్లు బీసీ ప్రజలవే అని తెలిపారు. భారత దేశ ప్రధాన మంత్రి ఒక బీసీ అని , రేపు మీరు వేసే ఓట్లు ఒక ప్రధాన మంత్రిని నిర్ణయించే ఓట్లని అన్నారు. కేంద్ర మంత్రి వర్గంలో 27 మంది ఓబీసీ లకు స్థానం కల్పించారని, వీరిలో ఐదుగురు కేబినెట్ ర్యాంకుల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఇది ఓబిసి వర్గాల ఆకాంక్షల కేంద్రంలోని బిజేపి ప్రభుత్వ చిత్తశుద్ధి కి నిదర్శనమన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో 10.74 కోట్లకు పైగా పేద, బలహీన వర్గాల కుటుంబాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల ఉచిత వైద్య బీమా లభిస్తుందని అన్నారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒక బీసీ నాయకుడిని ముఖ్యమంత్రి చేస్తా అని ధైర్యంగా చెప్పిన పార్టీ బిజేపి అని రానున్న పార్లమెంట్ ఎన్నికల యుద్ధంలో మీరు నాకు మద్దతు గా ఉంటే వచ్చే ఐదు సంవత్సరాలు మీకు నేను ఎల్లప్పుడు అండగా ఉంటానని ఆరూరి రమేష్ తెలిపారు. సమావేశంలో మాజీ చైర్మన్ తెలంగాణ ఎంబిసి డెవలప్ మెంట్ కార్పొరేషన్ తాండూరు శ్రీనివాస్, బిజేపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే వన్నా శ్రీరాములు, డాక్టర్ కాళీ ప్రసాద్, కుసుమ సతీష్, డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



# కవిత గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



### బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి

కురవి,ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని మాళోత్ కవిత గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ నెల 30 నుండి మాజీమంత్రి రెడ్యానాయక్ సీరోల్ మండల పర్యటనకు విచ్చేస్తున్న సంధర్భంగా ఆదివారం కొర్లకుంట తండా గ్రామపంచాయతీ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా బజ్జూరి పిచ్చి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రశ్నించే గొంతుకలవుతారని అన్నారు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్ సీరోల్ ఎంపీటీసీ తేజావత్ భోజ్యా నాయక్,మాజీ సర్పంచ్ అంగోత్ రాజు,పార్టీ అధ్యక్షుడు ఇస్లావత్ శ్రీనివాస్,సీనియర్ నాయకులు బాణోత్ రవి,అంగోత్ పుల్సింగ్,బాణోత్ మంగు, ఇస్లావత్ వీరన్న,అంగోత్ వెంకన్న,బాణోత్ సైదులు,బాణోత్ దిలీప్,సుధాకర్, హేమా తదితరులు పాల్గొన్నారు.